# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 26 మే, 2024 | పేజీలు : 05


## రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని కొమురం భీం అసిఫాబాద్ ఎంఎల్ఏ కోవా లక్ష్మి శనివారం దర్శించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాకతీయుల కళావైభవం ఉట్టిపడేలా రామప్ప దేవాలయం ఉందని రామలింగేశ్వర స్వామి కరుణతో ములుగు జిల్లా ప్రజలంతా రాష్ట్ర ప్రజలంతా యోగక్షేమాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెంకటాపురం మండలం సోషల్ మీడియా కన్వీనర్ మునిగంటి నరేంద్రచారి, పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న, యువ నాయకులు రేణిగుంట్ల శరత్, నాయకులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి పట్టణంలో గల డి.ఆర్.డి.ఏ ప్రాంగణ ఆవరణలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లకు యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. సంగారెడ్డి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠవలలో చదివే పిల్లలకు సంగారెడ్డి మండల స్వయం సహాయక సంఘాల సభ్యులు యూనిఫామ్ కుట్టే కేంద్రాన్ని ప్రారంభించి యునిపామ్ కటింగ్ విదానాన్ని కట్టే విదానాన్ని ఆమె పరిశీలించారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) కట్టుటకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులందరు. సద్వినియోగ పరచుకొని ఎవరి గ్రామం పిల్లలకు వారే యూనిపామ్ కుట్టే విధంగా భాద్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సరియైన సమయములో అందరు విద్యార్థిని విద్యార్థులకు06జూన్ 2024 లోపు అన్ని పాఠశాలలకు యూనిఫామ్స్ కుట్టించి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారులు డి.ఆర్డిఏ , మోప్మా, అధికారులతో సమన్వయము చేసుకొని ఏలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల మొత్తం 1250 ,హస్టల్స్ ,కార్పోరేషన్ పాఠశాలలు మొతం108, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలో టార్గెట్ మొత్తం 1,03,819 జిల్లాలోని పట్టణ ప్రాంతాలో టార్గెట్ మొత్తం 45,446. జిల్లాలోని కుట్టు కేంద్రాల(ట్రైలరింగ్ సెంటర్లు మొత్తం 55 ఈ ఏక రూప దుస్తువుల కుట్టు కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా 1896 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు నిమగ్నమైనారు. శనివారం జిల్లాలోని అన్ని ఎంఆర్సి కేంద్రాలకు ఏక రూప దుస్తువుల బట్టలు పంపించడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ యం జ్యోతి ,జిల్లా విద్యాదికారి వెంకటేశ్వర్లు పిడి మోప్మా గీత, అదనపు డిఆర్డిఓ కే జంగారెడ్డి, సిఎంఓ వెంకటేశం ఎంఈఓ. సంగారెడ్డి, డపీయంలు సంగారెడ్డి కంది ఏపియంలు సంగారెడ్డి కంది మండల సమాఖ్యల కార్యవర్గ సభ్యులు కుట్టు కేంద్రములో దుస్తువులు కుట్టి సభ్యులు పాల్గొన్నారు.



# స్వశక్తి సంఘాల సభ్యులతో కలెక్టర్

### పాఠశాల విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందించాలి

### కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/శాయంపేట:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను సకాలంలో కుట్టి అందించేందుకు బాధ్యత తీసుకున్న మహిళా సంఘాలు కృషిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల పత్తిపాక గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను కుడుతున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని యూనిఫాంలను కుట్టారనే వివరాలను బాధ్యత తీసుకున్న మహిళా సంఘాల నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో స్కూల్ యూనిఫాంలు సకాలంలో అందించాలన్నారు.



# పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి



### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎంఎల్సి ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 27న ములుగు జిల్లాలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నదని అన్నారు. జిల్లాలో మొత్తం 10,299 మంది పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఇందులో 6587 మంది పురుషులు, 3712 మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు. జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 7 రూట్లు, 12 లోకేషన్లు, 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ములుగు మండలంలో 4, వెంకటాపూర్ మండలంలో 2, గోవిందరావుపేట 2, ఏటూరునాగారం మండలంలో 2, మంగపేట మండలంలో 2, వెంకటాపురం మండలంలో 2, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు మండలాలలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మే 27న జరుగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వాతావరణ మార్పులకనుగుణంగా జాగ్రత్తలు పాటించాలి..

**ప్రజాపక్షం/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయని ఇందుకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు పంచాయితీ, గ్రామీణ సరఫరా, గ్రామీణ అభివృద్ధి శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ బి. కళావతి బాయి కోరారు. ఈ మేరకు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లకు రాబోయే వర్షకాలంలో తీసుకోవాల్సన జాగ్రత్తలపై జరిగిన సమావేశంలో కళావతి బాయి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన గ్రామాలలో వర్షాకాలంలో నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాప్తిచెందే అతిసార, పచ్చకామెర్లు, గ్యాస్ట్రో ఎంటరైటీస్, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, పైలేరియా, మెదడువాపు ఇతర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా తెలుసుకోవడానికి నిరంతరం గృహ సందర్శన చేసి వారికి తగిన సలహాలు సూచనలు ఇస్తూ అవసరమైన మందులు కూడా ఇవ్వాలని ఆదేశించారు. వారానికి ఒక రోజు డ్రైడే పాటించి ఇంటిలో గల వంట పత్రాలు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉండే ఇతర పాత్రాలను ఖాళీ చేసి తోమి ఆరపెట్టి తిరిగి నీటరు నిల్వ చేసుకోవాలని, దీని వల్ల దోమలు గుడ్లు పెట్టకుండా లార్వా పెరుగకుండా నిరవారించడానికి అవకాశం కలుగుతుందని వివరించారు. ఇంకా



సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, పిఓ ఎన్‌సిడి డాక్టర్ నాగేశ్వర్‌రావు, ప్రసాద్, మహేందర్‌రెడ్డి, పురుషోత్తమ్, కేవి. రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్లు గోపిచంద్, శ్రీనివాస్, హెచ్ఈవో ఒబిలిశెట్టి రామకృష్ణ, రుక్మొద్దీన్, సూపర్‌వైజర్లు, హెచ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని సీతానాగారం, వంగపహాడ్, జైగిరి, హసన్‌పర్తి, బైరాన్‌పల్లి, సూదన్‌పల్లి, నాగారం, ముచ్చర్ల, సీతంపేట గ్రామాల్లో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడీఏ దమోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు అధీకృత డీలర్ల వద్ద విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ సురేష్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ యాజమానులందరికీ వ్యవసాయ, పోలీసు శాఖ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ సురేష్ మాట్లాడుతూ.. రైతులకు బిల్లులు లేకుండా విత్తనాలు విక్రయించినా, నకిలీ విత్తనాలు విక్రయించిన క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ యాజమానులు, పోలీసులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకై కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/రాయపరి:** వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలనీ కోరుతూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బనీ నవీన్, మల్యాల నర్సింహామూర్తి, ఐత కమలాకర్, ముద్రబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** విత్తన కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి అఫ్జల్ పాషా అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు, కొత్తకొండ, ధర్మారం, చంటయ్యపల్లి గ్రామాల్లోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, వారి నుండి రశీదు, ఖాళీ చేసిన విత్త ప్యాకెట్ పంట కాలం ముగిసేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. తీసుకున్న రశీదుపై కంపనీ పేరు, విత్తన రకం, లాట్ నంబర్, రేటు చూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేది, గడువు తేది గమనించాలని, గ్రామాలలో తక్కువ, ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్మకాలు చేసే వారి వివరాలు మండల వ్యవసాయాధి



కారులకు తెలపాలన్నారు. ఎవరైనా పక్క జిల్లా, రాష్ట్రాల నుండి తీసుకువచ్చే నకిలీ విత్తనాలు, విడిగా అమ్మితే ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఒలు ప్రశాంత్, నాగరాజు, ఎటిఎం బిందు, పంచాయితీ కార్యదర్శులు ధర్మేందర్, రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, అనిల్ నాయక్, పెద్ద సంఖ్యలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బెదిరింపులపై విఆర్ఎల ఫిర్యాదులు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో వివిధ గ్రామాలలో పనిచేస్తున్న కొందరు విఆర్ఏలు, వారి వారసులను బెదిరిస్తున్నారని తహసీల్దార్, ములుకనూరు పోలీసులకు శనివారం పిర్యాదు చేసారు. వారసత్వంగా చేస్తున్న విఆర్ఏ కొలువులకు తాము కూడా అర్హులమంటూ కొందరు కుటుంబ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. కాగా ప్రస్తుతం గ్రామాల్లో పని చేస్తున్న విఆర్ఏలు, వారి వారసులను



విధులకు హాజరు కావద్దని బెదిరిస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు. శుక్రవారం బొల్లంపెల్లి సారయ్య, అతని కుమారుడు తహసీల్దార్ కార్యాలయ అవరణంలో కొందరు వచ్చి భయభ్రాంతులకు గురిచేసారని తెలిపారు. తమకు రక్షణ కల్పించి, సమస్యను పరిష్కరించాలని విఆర్ఏలు, వారి వారసులు వేడుకున్నారు. పిర్యాదు చేసిన వారిలో బొల్లంపెల్లి సతీష్, మాలతి, నాగుల ప్రణయ్ కుమార్, వేముల సతీష్, అబ్బరవేన సునీల్ కుమార్, కూన రాజు, బోనగిరి సతీస్, దివ్య, పంది యుగంధర్, బొల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/గీసుకొండ/నర్సంపేట:** ఈనెల 27న జరుగబోయే నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ శనివారం పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి గోనె యువరాజు, పట్టణ యూత్ ఆధ్వర్యంలో రాయిడి దుశ్యంత్‌రెడ్డి



ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. 9, 10, 19 వార్డులో గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కలిసి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యుడు బండి రమేశ్, 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బీరం నాగిరెడ్డి, బూత్ కన్వీర్ దేవోజు హేమంత్, వార్డు అధ్యక్షులు నాయిని వేణు, పెరుమాండ్ల రవి, బోల్లపెల్లి కమల్, సందీప్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

***గీసుకొండలో...**

బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ గీసుకొండ మండలంలోని పీడీఆర్ గార్డెన్స్‌లో శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని, ప్రశ్నించే గొంతుకను చట్టసభకు పంపాలంటే విజ్ఞులుగా, సమాజం పట్ల సంపూర్ణమైన అవగాహన గల పట్టభద్రులుగా మీ అమూల్యమైన ఓటు సీరియల్ నంబరు 3పై వేసి గెలిపించాలన్నారు. అనంతరం గీసుకొండ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మండలం రాంపూర్ అటవీ ప్రాంతంలో శనివారం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమయిందని భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు. మరణించిన వ్యక్తి కుడి చేయికి స్టీల్ రాడ్ వేసి ఉన్నదని నడుముకు



రెండు వరుసల ఎర్రని మొలదారం అలాగే బ్లూ కలర్ షర్ట్, నల్లని పాయింట్ దానిపై AHINSA Suitings అని రాసి ఉన్నదని తెలిపారు. ఈ గుర్తులు గల వ్యక్తి వివరాలు ఎవరికీ తెలిసిన ఎక్కడైనా తప్పిపోయిన భూపాలపల్లి పోలీసు వారికి ఈ క్రింది నెంబర్లకు కానీ వంద నెంబర్ కు కానీ తెలుపగలరని సీఐ తెలిపారు.

సిఐ భూపాలపల్లి : 8712658110,

ఎస్సై.భూపాలపల్లి : 9849199774

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/సంగెం:** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా వ్యవసాయాశాఖాధికారి ఉషా దయాళ్ హెచ్చరించారు. శనివారం మండలంలోని లోహిత, రామ



చంద్రాపురం గ్రామాల్లోని రైతులకు విత్తన ఎంపిక, కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ పంటల్లో రైతులు మన నేలను బట్టి అనువైన విత్తనాలను, సన్న రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల నుంచి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగం కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా పీహెచ్ కృష్ణారెడ్డి, సంగెం ఏఓ యాకయ్య, ఏఈఓలు సాగర్, అఖిలతోపాటు పంచాయతీ కార్యదరిశ యాకయ్య,పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఐఈవో కె ఆంజనేయ రాజు మాట్లాడుతూ మొత్తం హాజరుకా



వాల్సిన విద్యార్థులు 278కి గాను 253 మంది హాజరయ్యారని, 25 మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఒకేషనల్‌లో 116 మంది హాజరుకావాల్సి ఉండగా 102 మంది హాజరయ్యారన్నారు. 14 మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జనరల్ పరీక్షలకు గాను 105 మంది హాజరు కావాల్సి ఉండగా 97 మంది హాజరయ్యారని, 8 మంది గైర్హాజరయ్యారన్నారు. ఒకేషనల్ పరీక్షల్లో 37 మంది హాజరుకావాల్సి ఉండగా 37 మంది హాజరయ్యారన్నారు. చీఫ్ సూపరిండెంట్స్‌కి, ఆఫీసర్స్‌కి డీఐఈవో ఆంజనేయ రాజు తగు సూచనలు, సలహాలు అందించడం జరిగింది.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫీజు నియంత్రణ చట్టంఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అధ్యక్షత వహించగా ధర్మబిక్షం మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపుగా 11వేల ప్రైవేట్ పాఠశాలలున్నాయని ఫీజు నియంత్రణ చట్టం అమలు పరుచడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మంత్రుల సబ్‌కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా చేయలేదని కావున రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, టీజీవీపీ నాయకులు అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు విప్లవ్, శ్రీకాంత్, పేరెంట్ బొట్ల శ్రవణ్, పాల్గొన్నారు.



## ఏఐటియుసి ఆద్వర్యంలో అక్షయకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి పట్టణానికి చెందిన కాజిపేట నరేష్ కూతురు అక్షయ ఇటీవలే అగ్నిప్రమాదానికి గురై రెండు కాళ్లకు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చిక్సిపొందుతుంది.ఈ విషయం తెలుసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అక్షయ కుటుంబానికి శనివారం రూ.5000 అర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీలు గురిజెపల్లి సుధాకర్ రెడ్డి,మదుగాని విజేందర్,ఆసీఫ్ పాషా,పి శ్రీనివాస్ పాల్గోన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

 

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ కానిస్టేబుల్ కన్నె రాజు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఐనవోలు మండలం పున్నేల్ గ్రామానికి చెందిన కొమురవెల్లి విజయలక్ష్మి దివ్యాంగురాలు గత కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో, ఆమెకు ఎవ్వరు లేకపోవడంతో బొల్లికుంట గ్రామానికి చెందిన దేవర రాజు ద్వారా విషయం తెలుసుకొని ఆమెకు 25 కెజిల బియ్యం, 10 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు.

## గెలిస్తే 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కౌడిపలి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ మండల యువత నాయకులు మంగల్ పర్తి సందీప్ తెలిపారు. శనివారం రోజు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని, 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు పై చదువులకు ఖర్చు చేయడం జరుగుతుందని, పేదింటి ఆడపిల్లలకు పెండ్లిలకు ప్రతి మండల కేంద్రాలలో ఒక రూపాయికి ఫంక్షన్ హాల్ లు ఏర్పాటు చేస్తారని అన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మండలం నుంచి 3 వేల మెజార్టీ అందిస్తామని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన తెలిపారు.

## జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరుపెట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** చారిత్రక నేపథ్యం కలిగిన జనగామ జిల్లాకు రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని శనివారం తొర్రూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలను తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు చిట్యాల శ్వేత సంపత్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఐలమ్మ పేరును ప్రభుత్వం జనగామ జిల్లాకు పెట్టే విధంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సిరెడ్డిలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు శ్వేత తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని బమ్మెర గ్రామంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిల ఆదేశానుసారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అరాచకాలపై అలుపెరుగని పోరాటం చేసి Q న్యూస్ యూట్యూబ్ ఛానెల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదురించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. కావున బీఆర్ఎస్, బీజేపి పార్టీలకు తగిన బుద్దిచెప్పి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షుడు బత్తిని సురేష్, నాయకులు పెండోట వెంకటచారి, మాదరాజు యాకయ్య, సుడిగల సోమయ్య, బత్తిని సోమయ్య, కొండ శ్రీను, బత్తిని అశోక్, కొంగ సురేష్, దేవసాని ఉపేందర్, గూడ శ్రీను, మిట్టపల్లి బద్రి, పెంతల రమేష్, మానుపాటి రాజు, ఆలకుంట్ల నవీన్, మేడిద రాజు, యన్నకూస సోమయ్య, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని బమ్మెర, రాఘవాపురం, గూడూరు, తిరుమలగిరి, ఈరవెన్ను, శాతాపురం, పాలకుర్తి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్దాంతం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల శాఖ అధ్యక్షుడు దుంపల సంపత్, మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, పట్టణ కమిటి అధ్యక్షుడు పబ్బ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్, వేల్పుల దేవరాజు, నిరంజన్, రామారావు, మహేష్, సురేష్, శ్రీనివాస్, రాజు, శ్రవణ్ కుమార్, సోమేశ్వర్, రాజు, అమరేందర్, సురేష్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ ముఖ్య నాయకులు, ఇంచార్జి లతో జరిగిన సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అంటే పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇన్చార్జీలు రసమయి బాలకిషన్, చేల్మెడ లక్ష్మినరసింహ రావు మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశీ నాథం,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలు లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండలం సీతారాంపూర్ గ్రామంలో రైతులకు వివిధ పంటల విత్తనాలు కొనేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి చంద్రవేణి తెలిపారు. విత్తనాలు కొనేటప్పుడు రైతులు లైసెన్స్ ఉన్న దుకాణంలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. బిల్లులు కూడా తీసుకొని పంట పండే వరకు బిల్లును జాగ్రత్తగా ఉంచాలన్నారు. రైతులు ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయరాదు రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రైతులు వాడే విత్తనాలు జాగ్రత్తగా చూసి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ పోచమ్మ లక్ష్మయ్య రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బ్రాహ్మణ సంఘం ఆపన్నహస్తం



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామానికి బతుకు తెరువు కోసం వచ్చి గోదావరి తీరం వద్ద పూజా సామాగ్రి అమ్ముకుని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన దుగ్నే లక్ష్మణ్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం కాళేశ్వరం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు దశదినకర్మకు అవసరమైన నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామగుండం రాజేంద్రప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీ తో గెలిపించాలి

**ప్రజాపక్షం/మంగపేట:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తిన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి క్రరీ నాగేంద్ర బాబు కోరారు. మే 27న జరగబోవు ఉప ఎమ్మెల్సీ ఎన్నికలలో మేధావి చాణిక్యుడు నిరుద్యోగుల గురించి పలు సందర్భాలలో ప్రశ్నించించే గొంతుక అన్యాయాన్ని సూటిగా మాట్లాడే తీన్మార్ మల్లన్న ను గెలిపిస్తే పట్టభద్రుల గురించి నిరుద్యోగ సమస్యల గురించి శాసన మండలిలో మాట్లాడే దైర్యం ఉన్నావాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క పట్టభద్రుడు బాగా అలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్న కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/ మహాదేవపూర్ :** రైతులు విత్తనాల కోనుగోలులో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి ముల్కల ప్రభావతి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.రైతులు నాన్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఈ మేరకు లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలకు సంబందించి రసీదు తప్పక పొందాలని తెలిపారు.కొనుగోలు చేసిన రసీదును పంటకాలం పూర్తి అయ్యో వరకు భద్ర పరచాలని తెలిపారు.విత్తనాల డీలర్లు ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా,విత్తనాల కొరత సృష్టించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్,రచన తో పాటు రైతులు ఉన్నారు.

## ఇసుక క్వారీల్లో పని కల్పించాలని పనులను అడ్డుకున్నగ్రామస్తులు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో పనులు కల్పించాలని గ్రామస్తులు క్వారీ పనులను అడ్డుకున్నారు.ఇటీవల మండలంలోని మేడిగడ్డ గోదావరి పరిధిలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల్లో ప్రభుత్వ నిబందనలకు లనుగుణంగా మ్యానువల్ పద్దతిలో ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన కాంట్రాక్టర్లు నిబందనలకు విరుద్దంగా భారీ యంత్రాలతో పనుల నిర్వహిస్తున్నారు.ఇసుక క్వారీల్లో ఉపాధి దొరుకుతుందని ఆశగా ఉన్న గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించకపోవడంతో శనివారం ఆయా క్వారీల వద్దకు వెళ్లి పనులను అడ్డుకున్నారు.తమకు ఉపాధి కల్పించే వరకు పనులునిలిపివేయాలని డిమాండ్ చేసారు.

# సర్వీస్ ప్రొవైడర్ల ఉత్తమ సేవలకు అభినందనలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** సర్వీస్ ప్రోవైడర్ల ఉత్తమ సేవలకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందనలు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు వివిధ సెట్వర్లకు సంబందించిన సర్వీస్ పోరవైడర్లకు జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్వీస్ ప్రొవైడర్‌స అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను వారిని అభినందించారు. పోలీస్ శాఖ విధి నిర్వహణలో భాగంగా ఏ టైంలో అయిన సర్వీస్ ప్రోవైడర్లను సమాచారం కొరకు రిక్వెస్‌ట చేసినప్పుడు వారు త్వరతితగతిన స్పందించి సంబందిత ఇన్ఫర్మేషన్ అధించడ ం జరుగుతుందని, జిల్లాలో నమోదువుతున్న వివిధ రకాల మిస్సింగ్ సైబర్ క్లైమ్స్ మర్డర్స్ రోడ్డు ఆక్సిడెంట్స్ వంటి మరే ఇతర నేరాలకు సంబందించిన కేసులతో సర్వీస్ ప్రొవైదర్స్ మఫ్టీలో ఉన్న పోలీసులని ఎస్పీ కేసులను చేధించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ యూనిఫాంలో ఉన్న పోలీస్ అయితే సర్విస్ ప్రొవైడర్స్ మఫ్టీలో ఉన్న పోలీసులని ఎస్పీ వారిని అభివర్ణించారు. మీ సేవలు ఎల్లవేళ్లాలా ఇదే విధంగా పోలీసు శాఖకు అందిస్తూ మరిన్ని కేసుల చేధించడంలో మీ వంతు సహకారం అందించాలని కోరుకుంటున్నానన్నారు. వారి సేవలను అభినందించి మెమొంటోస్ ,అప్రిసియేషన్ సర్టిపికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, సైబర్ సెల్ డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి ఇన్స్పెక్టర్ రమేష్, ఐటి సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గాభవాని మాత స్థల గరుడ పురాణం పుస్తకా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి స్థల క్షేత్రం గరుడ పురాణం, ఆలయ చరిత్ర పుస్తకాన్ని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధవానంద సరస్వతి స్వామి శనివారం ఆవిష్కరించారు.

## బాలసదనాన్ని సందర్శించిన జడ్జి కన్నయ్యలాల్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో బాలసదనంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జిటి కన్నయ్యలాల్ శనివారం సందర్శించారు. బాలసదనంలో ఉన్న అనాధలు, పాక్షిక అనాధలకు అందుతున్న సౌకర్యాలు, వసతుల గురించి తెలుసుకున్నారు. బాలలకు వసతి సౌకర్యాలు, భోజనం తదితర విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ జెఎం స్వర్ణలత లెనిన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్, బాలసదనం పాల్గొన్నారు.

## మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో రజక సంఘం కులస్తుల ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా శనివారం శ్రీ మడేలేశ్వరా శీతల దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని రజక సంఘం కులస్తులు తెలిపారు. ఆ స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి, గ్రామ అధ్యక్షులు లింగ స్వామి, పాల్గొన్నారు.

## శివ.! శివా..! ఆలయంలో అపవిత్రమేనా..?

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** భక్తి పారవశ్యంతో మునిగి తేలాల్సిన ఆలయంలో సిబ్బంది పర్యవేక్షణ లేక అపవిత్రత చోటు చేసుకుంది. జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శనివారం స్వామి వారి దర్శనానికి వెళ్ళే మార్గంలో ఓ చిన్నారి మలవిసర్జన చేయడంతో ఆ ప్రాంతంలో అపరిశుభ్రంగా మారి స్వామి వారి దర్శనాలకు వెళ్ళేందుకు భక్తులకు ఆటంకంగా మారింది. ఆలయ సిబ్బంది చాలా సేపు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో భక్తులు శివ..శివా..! ఆలయంలో ఏమిటీ అపవిత్రత అంటూ సిబ్బందిపై భక్తులు అసహానం వ్యక్తం చేశారు.

## జెడ్పిటిసి మహేష్ గుప్త ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ఖదీర్ కుమారుడు జునెద్ గాయల పాలైన విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆదివారం బాధిత కుటుంబానికి తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎంపీటీసీ ఆకుల నువ్వుల దశరథ, తాజామాజీ సర్పంచ్ బాల మణి నరేందర్, మాజీ ఎంపీటీసీ నర్సింగ రావు, నారాయణ రావు, ఉపసర్పంచ్ బిక్షపతిరావు, గ్రామకమిటీ అధ్యక్షులు నసీరుద్దీన్, గుమ్మడి ఎల్లయ్య, పాపయ్య చారి, శివ, గౌస్, హపిజ్,రసూల్, సలీమ్, అక్బర్,మణి కుమార్,శంకర్ గౌడ్ చేతులమీదుగా శనివారం అందించడం జరిగినది. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు నసీరుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్న ఎంతో మంది బాధిత కుటుంబాలకు జడ్పీటీసీ మహేష్ గుప్త తన స్వంత డబ్బులతో ఆర్థిక సహాయాన్ని అందించడం ఎంతో గొప్పదని ఆయన అన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా ఆర్థిక సహకారాలను అందించే జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తకు చిన్నగొట్టిముక్కుల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో చిన్నగొట్టిముక్కుల గ్రామస్తులు, బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కళ్ళకల్ మాదన్న కుంటలో దూకి ఆత్మహత్య



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మాదన్న కుంటలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ గ్రామానికి చెందిన దోమకొండ భాగ్యలక్ష్మి భర్త సిద్ధిరామ గౌడ్,ఇద్దరు పిల్లలతో సుమారు 20 ఏళ్ల క్రితం బతుకుదెరువు కొరకు మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామానికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. చిన్న కొడుకు దోమకొండ సాయి కుమార్ గౌడ్ (23) కూలి పని చేసుకుంటూ ఉండేవాడు.మంగళవారం రోజు రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చి తల్లి భాగ్యలక్ష్మి ని డబ్బులు అడగగా ఇప్పటికే మందు తాగి వచ్చావు ఇంకా నీకు డబ్బులు ఎందుకు అని తల్లి మందలించడంతో సాయి కుమార్ కోపంగా బట్టల బ్యాగు తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. బంధువుల ఇంటికి వెళ్లి ఉంటాడేమో అని మరుసటి రోజు నుంచి వెతికి చూడగా ఆచూకీ లభించలేదు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డబ్బులు ఇవ్వనందుకే క్షణికావేశంలో కుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** రైతులు వానకాలం విత్తనాల కొనుగోలుపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ అనుమతులు పొందిన (లైసెన్స్) కలిగిన విత్తనాల డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలను తీసుకోవాలని ఉమ్మడి మద్దూరు మండల వ్యవసాయ అధికారి బి.రామకృష్ణ తెలిపారు. శనివారం మద్దూరు మండలం లద్నూరులో రైతులకు విత్తనాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ... విత్తనాలు తీసుకున్న డీలర్ల నుండి అధికారికంగా రసీదు గాని విత్తన బిల్లు తీసుకుని పంట పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకోవాలని రామకృష్ణ సూచించారు. విత్తనాల ప్యాకేట్లపై తయారైన తేది, కాలం ముగిసిన తేదీలను తప్పకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి విత్తన ప్యాకేట్ పైన జీఈఎసీ నెంబర్ చూసుకోవాలని, విడి విత్తనాలు కొనుగోలు చేయరాదని వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖీల్, మరియు రైతులు పాల్గోన్నారు.

## వర్షాకాలం పంటల గురించి రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు లేని డీలర్ల వద్ద నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ఏఈఓ సచిన్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి, ధర్మరాజు పల్లి, చెట్ల గౌరారం, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పంటలు, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తనాల ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. లూజుగా అమ్ముతున్న విత్తనాలను కొనుగోలు చేయకుండా, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ అధికారులు సచిన్, నరేందర్ పాల్గొన్నారు.

## నీలం మధుకు కౌడిపల్లి మండలం నుంచి మంచి మెజార్టీని అందిస్తాం



**ప్రజాపక్షం/కౌడిపలి :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారాని మహమ్మద్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రెండు లక్షల పైగా మెజారిటీతో నీంల మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి కార్యకర్త గ్రామాలలో మెజారిటీ కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని, కౌడిపల్లి మండలం నుంచి మంచి మెజార్టీని అందిస్తామని మెదక్ జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్ అన్నారు . శనివారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో విత్తనాల డిలర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి దుకాణంలో ధరల బోర్డు ఏర్పాటు చేసి విత్తనాల ఫ్యాకెట్లు ఓపన్ చేసి చిల్లర అమ్మకుడదని స్టాకు రిజిష్టర్ తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎఈఓలు భాస్కర్ ,మహేంధర్ ,సాధన ,శ్రీకాంత్‌రెడ్డి ,భారతి ,పర్టిలైజర్ ,విత్తనాల డిలర్లు గోనే రాంబాబు ,ఎం .రవీంధర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు .

## మెడిసిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలో అచ్చంపేట గ్రామంలో మెడిసిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి ముక్కు గొంతు వరిబీజము బీజ కొట్టు గడ్డలు కణతులు డైరెక్ట్ గడ్డలు గర్భసంచికి సంబంధించిన సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 112 మందికి తీపి టెస్టులు చేయడం జరిగింది ఆపరేషన్ అవసరము ఉన్నవాళ్లు 60 మంది రెఫర్ చేయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యులు సుప్రజా, ఐశ్వర్య శౌర్య మార్కెటింగ్ ఇంచార్జ్ కుమారస్వామి, నాగార్జున శేఖర్ బాబు, సంధ్య లు పాల్గొన్నారు.

# మట్టి దందా కోసం గాలింపు...? నియోజక వర్గంలో జోరుగా దందా

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట నియోజకవర్గం లో ఐనవోలు, పర్వతగి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల్లో మట్టి మాఫియా కోసం అక్రమార్కులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎలక్షన్ కొడుతో సంబంధం లేకుండా గత పదిహేను, ఇరవై రోజులనుండి ఏదేచ్ఛగా మట్టి మాఫియా జరుగుతింది. రాయపర్తి, పర్వాతగిరి మండలంలో మట్టి మాఫియా కాసుల వర్షం కురిపిస్తుంది. అక్రమార్కులు మండలంలో వున్నా అధికారులకు, పేరున్న కొందరిని ఎంచుకొని ఎవరి రేటు దగ్గట్టు వారికీ చేతివటం ఆపగించిన తదుపరే దందాను ప్రారంభం చేసే నడిపిస్తున్నట్లు చెబుతున్నారు. పట్టభద్రుల ఎన్నికలు ఉన్నదున ఈ రెండు రోజులు ఆపి మళ్ళీ సార్ట్ చేస్తూ దందా కొనసాగిస్తామని దందా నిర్వాహకులు బహిరంగంగా చెపుతున్నారు. వర్ధన్నపేట, ఐనవోలు మండలాల్లోవున్నా చెరువులు, కుంటలు, ప్రైవేటు భూములు తిరుగుతూ మట్టి తరలింపు కోసం సానదం చేస్తున్నారు. ముందుగా వారు అనుకున్న చేరువో, కుంటో, ఓ ప్రైవేట్ భూమి లో వున్నా మట్టి ఒకే ఐతే అ మండలంలో వున్నా అధికారులకు, అన్నదికారులకు చేతి వాటం ఇస్తామని అభయం ఇచ్చి రంగా ప్రవేశం చేయడానికి సిద్ధపడుతున్నారు.



మట్టి తరలుస్తున్నది ఎక్కడికాంట్టే ఇటుక బట్టి తయారీ కేంద్రాలవద్దకు, స్థిరస్తీ వ్యాపారాలు ఏర్పాటు చేసుకున్న వెంచర్ లవద్దకు, గృహ నిర్మాణాలకోసం, రోడ్డు నిర్మాణాకోసం, నిర్మించిన రోడ్లకు కుడి, ఎడమ వైపు పోయడం కోసం ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమర్కులు మట్టిని తరలించి సొమ్ము చేసుకొంటున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ భూమ్ములో తవ్వకాలు చేసేందుకు ప్రభుత్వనికి ఎలాంటి రాయితీ చెల్లించకుండా రాత్రి వేల మట్టి మాఫియా దారులు జేసిభి, ఇటాచ్ లద్వారా తవ్వి లారీ, ట్రిపర్ లద్వారా తరాలిస్తున్నారు. అక్రమార్కుల వద్దకు అడుక్కునేవారు బోలెడు మంది తయార్కైనారు. అక్రమ దందా జరుగు తున్న ప్రదేశాన్ని గుర్తించి సమయం సందర్భం లేకుండా వారివద్దకు వెళ్లి మేము పాలనా, మేము గొప్ప మాతో పెట్టుకోవద్దు అంటూ మేము ఇంత మందిమి వున్నాము మారేటు ఇంత అంటూ ఇచ్చిన కడిగి తీసుకునే వారు కొందరైతే మరికొందరు మారేటు చెప్పినాకడిగి ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు చెప్పడానికి సంకోచించడం లేదంటే నమ్మక్యం కావడం లేదు. చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకొంటున్నారు అంటే ఎవరి స్టైల్ వారిదే మాకు పాలనా ప్రజా ప్రతినిధి దగ్గర, నేను పాలనా అంటూ ఎవరి స్థాయిలో వారు అక్రమాలు చేస్తుంనారు. తల పాపం తిలా పిడికెడు అన్నట్లుగా ఉంది మట్టి దాందా నిర్వాహకం.

**ఉన్నతాధికారి దృష్టి సారించాలి**

అక్రమాలకు తేర లేపుతున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సాధించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఈ నెల 27వ తేదీన జరగబోయే నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఎంఎల్‌సి ఇన్‌చార్జి డాక్టర్ రవీందర్‌రావు ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎంపిపి వేములపల్లి ప్రకాశ్‌రావు, ఖానాపూర్ మండల ఎంఎల్‌సి ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ ఎస్‌కె మస్తాన్, వేల్పుల లింగయ్య, అశోక్‌నగర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలంలోని పూసూరు వంతెన సమీపంలో గల మండపాక గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై శనివారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వాజేడు ఎస్‌ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలిసి ఛత్తీస్‌గడ్, భద్రాచలం, వెంకటాపురం, ఏటూరునాగారంలకు వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే మండలంలో ఎవరైనా అనుమానితులు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## చివరి రోజు విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/నెక్కొండ:** శాసనమండలి ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ, బిఆర్‌ఎస్, మూడు పార్టీలు పోటా పోటీగా విస్రృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు రవికుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ప్రజలకు తెలుగు రాష్ట్రాల టెలివిజన్ శ్రోతలకు పరిచయం కానీ అసలు పేరు చింతపండు నవీన్‌కుమార్ కాంగ్రెస్ శ్రేణులు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇతని గుర్తు ఏ వరుస క్రమంలో ఉంటుందో వివరంగా మారోమారు వివరించారు. అన్ని పార్టీల నేతలు శ్రేణులు గెలుపు మాదే అంటూ ధీమాతో ప్రచారం నిర్వహించారు.

## ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టి20 టోర్నమెంట్ యశ్వంత్ ఎన్నిక



**ప్రజాపక్షం/మహబూబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సిఏ ఆధ్వర్యంలోఈనెల 25 నుండి 29 వరకు జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ కు మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన వల్లం దాసు యశ్వంత్ ఎన్నికైనట్టు డబ్ల్యూడిసిఏ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జ్ బి.అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మీ అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నెల రోజులపాటు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో శిక్షణ తీసుకొని వరంగల్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరిచిన యశ్వంత్ హైదరాబాద్ లో హెచ్‌సిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్ కు ఎన్నికైనట్టు ప్రకటించారు. ఐదు రోజులపాటు జరగనున్న టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయికి ఈ జిల్లాకు చెందిన యశ్వంత్ మరియు అనేకమంది క్రీడాకారులు ఎదగాలని అజయ్ సారధి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. యశ్వంత్ ఎన్నిక పట్ల కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రావుల నవీన్ రెడ్డి, సహాయకుడు అయిలి సంతోష్ అభినందనలు తెలిపారు.

## నడివీధిలో గుంత...నాలుగు రోజులైన పూడ్చని సిబ్బంది



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల పరిధిలో రాఘవపట్నం గ్రామ పంచాయతీలో నడివీధిలో నల్ల గుంత తీసి నాలుగు రోజులైనా గ్రామ పంచాయతీ సిబ్బంది గుంత పూడ్చలేదు. 2024 ఫిబ్రవరి చివరి వారంలో గ్రామ పంచాయతీ పాలక మండలి పదవీకాలం పూర్తి కావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధిత కార్యదర్శులతో పాటు ప్రత్యేక అధికారులను నియమించారు. ఇన్‌చార్జిగా పని చేస్తున్న కార్యదర్శి కూడా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో సిబ్బందితో హడావుడి తప్పా ఉదయం వచ్చారంటే మరల ఉదయమే కనబడతారని ఏమైనా గ్రామ పంచాయతీలో కార్యదర్శితో పని ఉంటే సమయం అనుకూలంగా రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గోండ్వాన దండకారణ్య పార్టీ అభ్యర్థికి పట్టభద్రులు మద్దతు ఇవ్వాలి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ఆదివాసీ పట్టభద్రులు గోండ్వాన దండకారణ్య పార్టీ నుండి పోటీ చేస్తున్న సోడి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపి ఆయనను గెలిపించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు. ఈ నెల 27న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికలలో దండకారణ్యం పార్టీ నుండి బరిలోకి దిగిన సోడి వెంకటేశ్వర్లు ఉన్నత విద్యావంతుడైన, మేధావులు ఆయనకు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ఉపాధ్యక్షుడు చింత మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గట్ల వెంబడి మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** నగర పరిధిలోని చెరువు గట్ల వెంబడి మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని నీటి వనరులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం చెరువు గట్ల వెంబడి మొక్కలను నాటాలని, ఇందు కోసం తక్కువ సమయంలో ఏపుగా పెరిగే మొక్కలను ఎంపిక చేయాలని ఈ క్రమంలో ఔషద గుణాలు, పర్యావరణ పరిరక్షణకు తో పడే ఎకో ఫ్రెండ్లీ లక్షణాలు గల మొక్కల ఎంపికకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మొక్కలను నాటే ముందు శానిటేషన్ విభాగం వారి సహకారంతో ఆయా పరిసరాలను శుభ్రం చేయించి నాటాలని ఇట్టి మొక్కల సీడ్లింగ్ నర్సరీలో పెంచడానికి ఎంత సమయం పడుతుందని కమిషనర్ హెచ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి అశ్విని, ప్రవళిక, అనూహ, పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తిపై వెహికిల్ రుణం



**ప్రజాపక్షం/నల్లబెల్లి:** మృతి చెందిన వ్యక్తి పేరుపై కోటక్‌మహేంద్ర భ్యాంకులో ద్విచక్ర వాహన ఫైనాన్స్ చేసి గ్రామస్తులను అబ్బురపరిచిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నంది గామలో చోటు చేసుకుంది . శనివారం ద్విచక్ర వాహన ఫైనాన్స్ తీసుకున్న వ్యక్తి నెలసరి కిస్తిలు చెల్లించక పోవడంతో కోటక్‌మహేంధ్ర భ్యాంకు సిబ్బంది రికవరి కోసం రావడంతో అసలు విషయం బయటపడింది . మృతిని తండ్రి భూక్య నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం నా కుమారుడు రాకేష్ గత రెండు ఏండ్ల క్రితం 2022 జనవరి 23 న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు . ఈ ఏడాది జనవరి 24న ఖమ్మం జిల్లా కోటాక్‌మహేంద్ర భ్యాంకు నుండి మీ కుమారుడు రాకేష్ రాయల్ ఇన్‌ఫిల్డ్ ద్విచక్ర వాహనం 3 లక్షల అప్పు చేసి తీసుకున్నారని భ్యాంకు సిబ్బంది శనివారం ఇంటికి వచ్చి చెప్పడంతో ఒక్కసారీ ఉలిక్కి పడ్డమని చెప్పారు . మా కుమారుడు చనిపోయి రెండు ఏండ్లు దాటిన ఏవ్వరు మీ దగ్గరకు వచ్చి అప్పు తీసుకున్నారని ప్రశ్నించడంతో తనిఖీ కోసం వచ్చిన అరవింద్ డెత్ సర్టిపికెట్ ఇవ్వాలని అనడంతో నాగేశ్వర్‌రావు వెంటనే అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చినట్లు చెప్పారు . వెంటనే సమాచారం తెలుసుకున్న వరంగల్ బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెహికిల్ రుణం మా బ్రాంచి ఇచ్చింది కాదు ఇది ఖమ్మం బ్రాంచి నుండి ఇచ్చినది కేవలం మేము అందుబాటులో ఉన్నమని వెరిపికేషన్ కోసం వచ్చినట్లు తెలిపారు . దొంగ రుణాలు మంజురు చేయుటలో భ్యాంకు అధికారులతో పాటు ఇంక ఎంత ఉన్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు . పోలీసులు నందిగామ గ్రామంలో నకిలీ ఇన్స్‌రేన్స్ ముఠ దందాలపై ఆరా తీసి విచారణ జరుపుతే అసలు విషయం బయట పడుతుందని గతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పెద్ద ఎత్తున విచారణ చేసి కేసులు పెట్టిన దందా కొనసాగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు .

## గీతా కార్మికుడిని పరామర్శించిన రమేష్‌గౌడ్



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు దేశిని రాజు గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు క్రింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ రాజుగౌడ్‌ను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజ్‌గౌడ్‌కు ఎక్సైజ్ శాఖ, బిసి కార్పొరేషన్ నుండి ఎక్స్‌గ్రేషియా, హాస్పటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, మరణించిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, హాస్పటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీతా కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలని, కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు నిధులు కేటాయించాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాజు గౌడ్‌ను పరామర్శించిన వారిలో తిప్పని రవీందర్ గౌడ్, నేరెళ్ల రమేష్, గాజర్ల భద్రయ్య, పోలుదాసరి బిక్షపతి, గాజర్ల సారంగపాణి, గాజర్ల అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.